# బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలి...





తల్లాడ,నవంబర్ 20 (జర్నలిస్టు వార్త):
రాష్ట్రంలోని బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలంటే బిసి ఎస్సి ఎస్టి ముస్లిం మైనార్టీ అందరూ ఐక్యంగా ఉండి అధికారం లోకి తీసుకురావాలన్నారు. బుధవారంఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం రావికంపాడు గ్రామంలో ఆధురి కోటయ్య , ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బి.ఎస్.పి పార్టీప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహూ,మరియు ఖమ్మం బి ఎస్ పి పార్టీ జిల్లా ఇంచార్జ్ మేకతోటి పుల్లయ్య, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు ఉపేంద్ర సాహూ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడానికి బిసి ఎస్సి ఎస్టి ముస్లిం మైనార్టీ అందరూ ఐక్యంగా ఉండి అధికారం కోసం పోరాడి అధికారం సాధించుకోవాలన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లోని బి ఎస్ పి పార్టీ అన్ని పంచాయతీల నుంచి పోటీ లో నిలుస్తుందన్నారు. గెలుపు కోసం సైనికుల పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం బి ఎస్ పి పార్టీ మహిళా అధ్యక్షురాలు కటుకూరి. నిర్మల తల్లాడ మండలం బి ఎస్ పి పార్టీ మహిళా అధ్యక్షురాలు .గంజాయి. కుమారి.గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లాడ మండల విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి...



తల్లాడ వార్త,20 నవంబర్ ,(జర్నలిస్ట్ వార్త) :
జర్నలిస్టులకు, ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అన్నారు. బుధవారం మండల అధికారులకు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తల్లాడ తల్లాడ మండల జర్నలిస్టులు తల్లాడ రైతు వేదిక ప్రదేశం మందు కాళీ స్థలం ఉన్నది దానిని ఉద్యమకారులకు, జర్నలిస్టులకి కేటాయించాలని తల్లాడ మండల తాసిల్దార్, ఎంపీడీవో, తల్లాడ మండలం పంచాయతీ వివో కి వినతి పత్రాలు అందజేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి జైలు జీవితాన్ని అనుభవించిన వారికి ప్రభుత్వం ఆదుకొని ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యల వారధిగా ఉండే జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇంటి స్థలాలు ఇచ్చి వారికి డబుల్ బెడ్ రూమ్ కట్టించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోదుగు ఆశీర్వాదం ఉద్యమకారుల ఫోరం తల్లాడ మండల అధ్యక్షులు తేళ్ళపుట వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి తేళ్ల పుట్ట లాలయ్య, తేళ్ల పుట్ట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎక్కిరాల బాబు, సహాయ కార్యదర్శి తేలపుట ప్రసన్న కుమార్ , సహాయ కార్యదర్శి తేలపుట వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు టి జె ఎం యుఖమ్మం జిల్లా సెక్రెటరీ నారపోగు ప్రసాదు, మరియు గొడ్ల శ్రీను మేడి బసవయ్య పాల్గొన్నారు

# విచ్చలవిడిగా యాంటీబయాటిక్ మందులు వాడొద్దు...

## వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్...



తల్లాడ, నవంబర్ 20(జర్నలిస్ట్ వార్త):
విచ్చలవిడిగా యాంటీబయాటిక్ మందులు వాడొద్దని వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ అన్నారు. బుధవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు విచ్చలవిడిగా యాంటీబయాటిక్ మందులు వాడవద్దని అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేపించారు.
ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు వ్యాధి లక్షణాలను బట్టి ఎవరికి వారు సొంతంగా ప్రైవేటు మందుల దుకాణాలలో యాంటీబయాటిక్ మందులు కొని వాడటం వల్ల అనేక దుష్ ప్రభావాలు కలుగుతున్నాయని తెలియజేసినారు. ప్రజలు వ్యాధి లక్షణాలను బట్టి సరైన మోతాదులో కాకుండా తమకు తాముగా యాంటీబయాటిక్ మందులు వాడటం వల్ల ప్రజలలో వ్యాధినిరోధక శక్తి తగ్గి ,వ్యాధి వచ్చినప్పుడు ఈ యొక్క యాంటీబయాటిక్ మందులు సమర్థవంతంగా పనిచేయకుండా పోయి వ్యాధి నియంత్రణ లో ఇబ్బందులు ఎదురవు తయన్నారు. మన శరీర అవయవాలైన మూత్రపిండాలు కాలేయము ఊపిరితిత్తులు మొదలైనవి పాడవుతాయని తెలియజేశారు. అదేవిధంగా ప్రజలు శిక్షణ లేని ప్రైవేటు వైద్యులు,దుకాణాలలో ఈ యొక్క యాంటీబయాటికు మందులు వాడటం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టకపోగా అనేకమైన ఇతర రోగాలు కలుగుతున్నాయన్నారు. ప్రజలందరూ వ్యక్తిగతంగా గాని ఇతర పద్ధతులలో కాకుండా నిపుణులైన వైద్యుల దగ్గర సమగ్రంగా పరీక్షలు చేయించుకొని మందులు వాడినట్లయితే భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు వచ్చిన సక్రమంగా నియంత్రించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య భద్రమ్మ స్టాఫ్ నర్స్ కళావతి, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్ అందజేత...

## క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు...

తల్లాడ/నవంబర్ 20,(జర్నలిస్ట్ వార్త):
మానసిక ఉల్లాసానికి ఆటలు తోడ్పడతాయని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు అన్నారు. బుధవారం తల్లాడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఎంజేఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల సారధ్యంలో ఆటల పోటీలను నిర్వహించగా గెలుపొందిన విజేతలకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు క్లబ్ అధ్యక్షుడిగా సేవలు చేయటం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా చదువుకునే ఇష్టపడి చదవాలని లన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విద్యార్థులుగా ఉంటూ ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. డిసి దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటలు విద్యార్థులకు జీవితంలో ఒక భాగం అని విద్యతోపాటు ఆటల వల్ల స్పోర్ట్స్ కోట లో ఉద్యోగ అవకాశాలు పొందిన వారు ఉన్నారన్నారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ కటికి వెంకటేశ్వర్లు ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి క్లబ్ సభ్యులు తోట మురళి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఈ నెల 22 న, రాష్ట్ర స్థాయి కళాకారులచేత ప్రజాపాలన విజయోత్సవాలు








బోథ్, నవంబర్ 20,(జర్నలిస్ట్ వార్త):
ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉట్నూర్ లో ప్రజా పాలన కళా యాత్ర ప్రచార రథాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా పాలనాధికారి ఆదేశానుసారం ప్రజా పాలన కళా యాత్రను సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో, సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలను ఈ నెల 19వ, తేది నుంచి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని మండలాల్లోని ఆయా గ్రామాల్లో, మున్సిపాలిటీలలో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల పై ప్రచారం చేయనునట్లు తెలిపారు. ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సంబరాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర స్థాయి కళాకారులు అంతడుపుల నాగరాజు బృందం, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై నిర్వహించనున్న కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుని ఆహ్వానించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల, సారథి కళాకారులు, ఉన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



రాయపర్తి, నవంబర్ 20(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు పోలినేని శ్యాం సుందర్ రావు బుధవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాలరావు, తాజా మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న బోనస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి



చెన్నారావుపేట, నవంబర్ 20,(జర్నలిస్ట్ వార్త): అమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని భో జెరువు గ్రామంలో బుదవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చైర్మేన్ మురహరి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన విధంగా తేమ శాతం చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే 500 బోనసులు ప్రతి ఒక రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅనుముల రవి, మల్లాడి వీరారెడ్డి, అలువాల శాంతమ్మ, భూక్య హుస్సేన్ మాదారపు నర్సయ్య, దొంతర బోయిన కొమ్మాలు, బండి స్వరూప మల్లయ్య, ముసుకు ఐలయ్య, గడ్డల స్వరూప, మల్లయ్య, అనుమల ఏకాంతం, సంఘ సీఈవో ఏవో గోపాల్ రెడ్డి, ఏఈఓ కిరణ్ మై, కళ్యాణి, తిరుపతి సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పసి పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు బాలింతల ఆరోగ్యం ముఖ్యమే

## : డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్





చెన్నారావుపేట, నవంబర్ 20,(జర్నలిస్ట్ వార్త):
పసి పిల్లల ఆరోగ్యంతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించి, బలవర్ధకమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాశ్ అన్నారు. బుధవారం వైద్యాధికారి సరోజతో కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల, కొనాపురం ఉప కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు ఇప్పించి వ్యాధుల నుండి రక్షించాలని అన్నారు. చాలా కాలంలో చిన్నపిల్లలకు న్యుమోనియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం సాయంత్రం పిల్లలను ఆరుబయట తిరుగకుండా చూడాలని సూచించారు. చలికాలంలో పిల్లలకు వేడి వేడి ఆహార పదార్థాలు, కాచి వడపోసిన త్రాగునీరు ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు కొబ్బరి నూనె రాసుకుని సూచించారు. చర్మాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని అన్నారు. అనంతరం పీహెచ్ సిలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ భద్రయ్య, హెచ్ఈఓ విద్యాసాగర్ రెడ్డి, విసిసిఎం రవీందర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

